# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023

NIZAMABAD

పేజీలు :
PAGES




అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

# గులాబీ జోరు.. జనహోరు..

లోపలి పేజీల్లో

- కదిలొచ్చిన పల్లెలు.. తరలివచ్చిన ప్రజలు
- కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- కామారెడ్డిలో నామినేషన్ వేసిన కేసీఆర్
- ఆర్మూర్‌లో మంత్రి కేటీఆర్, బోధన్‌లో ఎమ్మెల్సీ కవిత పర్యటన
- తన ప్రసంగాలతో ఉత్తేజపరిచిన నేతలు
- గులాబీ శ్రేణుల్లో మిన్నంటిన జోష్

**ఉమ్మడి జిల్లాలో** గులాబీ జోష్ మిన్నంటింది. ఒకేరోజు ముగ్గురు ముఖ్యమైన నేతలు పర్యటించడంతో ఉభయ జిల్లాల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. సీఎం కేసీఆర్ రాకతో ఉద్యమ గడ్డపై సరికొత్త ఉత్సాహం వెల్లివిరిసింది.. కామారెడ్డి నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్న ముఖ్యమంత్రి గురువారం నామినేషన్ వేశారు. అనంతరం స్థానిక డిగ్రీకళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు జనం పోటెత్తారు. కామారెడ్డి గడ్డతో పుట్టుక నుంచి తనకున్న అనుబంధం మొదలుకుని ఉద్యమ నేపథ్యం వరకు గత స్మృతులను గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధిని జిల్లా ఏర్పాటు, మెడికల్ కాలేజీ స్థాపన సహా అనేక అంశాలను వివరించారు. మరోసారి అవకాశమిస్తే కామారెడ్డిని బంగారు తునకగా మారుస్తామని ప్రకటించారు. ఆర్మూర్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. బోధన్‌లో షకీల్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలను తమ ప్రసంగాలతో ఉత్తేజపరిచారు. ఒకేరోజు ముగ్గురు నేతల రాకతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొన్నది.

– బోధన్/నందిపేట్/ఆర్మూర్/కామారెడ్డి, నవంబర్ 9

కామారెడ్డిలో నామినేషన్ వేస్తున్న సీఎం కేసీఆర్, పక్కన గంప గోవర్ధన్, ముజీబుద్దీన్



లోపలి పేజీల్లో

## జోరుగా నామినేషన్లు

ఉమ్మడి జిల్లాలో గురువారం నామినేషన్ల జోరు కొనసాగింది. కామారెడ్డిలో సీఎం కేసీఆర్ నామినేషన్ వేశారు. బాజిరెడ్డి, బిగాల, జీవన్‌రెడ్డి, షకీల్‌తో పాటు ఇతర పార్టీల నేతలు సైతం నామినేషన్లు వేశారు .

| నిజామాబాద్‌లో | కామారెడ్డిలో |
| --- | --- |
| 33 | 31 |



అర్బన్‌లో నామినేషన్ వేస్తున్న బిగాల గణేశ్ గుప్తా



నామినేషన్ దాఖలు చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

-వివరాలు 8 లో..

## జనసంద్రమైన కామారెడ్డి



కామారెడ్డి ప్రజాఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేష జనవాహిని

## అల్లాటప్పా వాళ్లతో పథకాలు అమలుకావు..



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

- జీవన్‌రెడ్డిని 60వేల మెజార్టీతో గెలిపించాలి
- సింహం సింగిల్‌గానే వస్తుంది.. ఢిల్లీ నుంచే గుంపులుగా వస్తున్నారు..
- ఆర్మూర్ రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్



బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్‌తో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

## దేశమంతటా పింక్ వేవ్..

- ఇది నామినేషన్ ర్యాలీ కాదు.. విజయోత్సవ ర్యాలీ
- బోధన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ గెలుపు ఖాయమైంది
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

-8 లో..